

27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె




కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర మున్సిపల్ వర్కర్ల జెఎసి పిలుపు మేరకు డిసెంబర్ 27 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని జెఎసి నాయకులు మంగళవారం తెలిపారు పట్టణంలో మున్సిపల్ ఆఫీసు వద్ద ఈ మేరకు గేట్ మీటింగ్ నిర్వహించారు. ఎఐటియుసి నాయకులు పెద్దిరెడ్డి రాము, సిఐటియు నాయకులు నూకల బలరాం మున్సిపల్ కార్మికుల సమస్యల పై కరపత్రాలు పంపిణీ చేశారు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంటపల్లి బాబురావు, కొమ్ము వీర్రాజు, పిల్లి వెంకట్రావు, ఎఐటియుసి నాయకులు బండి సత్యనారాయణ, జి.రాజు ఏ. మాచర్ల రావు, ముత్యాల సుజాత, కార్మికులు పాల్గొన్నారు.

మంత్రి వేణుకు స్థాన చలనం?

- వేడెక్కుతున్న రాజకీయాలు
- నియోజకవర్గం అంతా చర్చ
- బోస్ ఇంటికి క్యూ కడుతున్న కార్యకర్తలు



పిల్లి సుభాష్ చంద్రబోస్



చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

వైసిపి ఉభయగోదావరి జిల్లాల సమావేశంలో అధినాయకత్వం రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి వేణుకు స్థాన చలనం కలిగించారని వార్తలతో నియోజకవర్గం అంతా చర్చనీయాంశమైంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటికే వైసీపీ టికెట్ పై గత ఆరు నెలలుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అంతర్గత విభేదాలతో సతమత మవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆయన తనయుడు సూర్య ప్రకాష్ టిక్కెట్టు ఇవ్వాలని అధిష్టానం ముందు బట్టారు. ఇక్కడ సీటు తమకు లభించిన పక్షంలో ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు వార్తలు పెట్టినట్లు సమాచారం. ఈ సీటును బోసుకే కేటాయించినట్లు, మంత్రి వేణుకు రాజమహేంద్రరం రూరల్ కు వెళ్లాలని సూచించినట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

దీనిపై రామచంద్రపురం నియోజకవర్గం అంతా చర్చ జరుగుతోంది. మంత్రిగా పనిచేస్తున్న వేణుకు ఇక్కడ బిసి, ఎసి వర్గాల్లో అంతగా పట్టు లేదని సర్వేలు వెల్లడించినట్లు సమాచారం. దీనితో ఆయనకు స్థానచలనం తప్పదని పార్టీ రాజమహేంద్రవరం రూరల్ ఆయన పోటీ చేయాలని నేరుగా చెప్పినట్లు పలువురు మాట్లాడుతున్నారు. అధినాయకత్వానికి ఎదురు చెప్పలేని నాయకులంతా సీఎం నిర్దేశించిన చోటికి వెళ్లి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అయితే ఇప్పటికే రామచంద్రపురం సీటుపై మళ్లీ పోటీ చేయాలనుకున్న మంత్రి వేణుకు ఆయన అనుచర గానానికి తీవ్ర నిరాశ ఎదురైంది. బోస్ కు టిక్కెట్ కేటాయించడం తో వేణు వర్గానికి మింగుడు పడటం లేదు. ఇక బోస్‌కు టిక్కెట్ ఇచ్చారన్న సమాచారం తెలుసుకున్న నియోజకవర్గం లోని పలు అభిమానులు బోసి ఇంటికి క్యూ కట్టారు.

అతివిశ్వాసమే కొంప ముంచిందా ?

2014లో కాకినాడలో వాటమి పాలైయిన చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ బోస్ సహకారంతో 2019లో రామచంద్రపురం లో పోటీ చేశారు. జనసేన విభజన ఓటింగ్ తో టిడిపి అభ్యర్థి అయిన తోట త్రిమూర్తులపై 5000 మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ నుండి పిల్లి బోస్ మండపేట ఇన్చార్జిగా వెళ్లిపోవడంతో ఆయనకు ఇక్కడ గెలుపు సాధ్యమైంది.

అనంతరం రాజకీయ పరిణామాలలో ఉపముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్ రాజ్యసభకు ఎంపీగా వెళ్లిపోవడంతో మంత్రి పదవి ఖాళీ అయింది. శెట్టిబలిజ ఎంఎల్ఎగా ఉన్న వేణు అనుకోని రీతిలో అవకాశం కలిసి వచ్చి ఆయన బిసి సంక్షేమ శాఖ మంత్రిగా పార్టీలో నియమితులయ్యారు. మంత్రయినప్పటి నుంచి ఆయన తన అనుచర గణంతోనూ, క్రింది స్థాయి నాయకులతోనూ సఖ్యత కొనసాగించలేకపోవడంతో బిసి, ఎస్సి వర్గాలు క్రమక్రమంగా ఆయనకు దూరమవుతూ వచ్చాయి. తనకు వ్యతిరేకవర్గంలో పలువురు కార్యకర్తలపై కేసులు పెట్టించడం వేధించడం వంటి చర్యలకు పాల్పడడంతో ఆయనపై వ్యతిరేకత పెరిగింది. ఇదే సమయంలో పలు సర్వేల్లో ఆయనకు వ్యతిరేక పవనాలు విచాయి.

వచ్చే ఐదు.. ఆపై ఐదు.. ఆపై ఐదు..

నేనే మంత్రి?

ఇటీవల పలు సభలో సమావేశంలో మంత్రి వేణు అతివిశ్వాసం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో పాటు ఆ పై ఐదు. ఆపై ఐదు నేనే ఇక్కడ ఎంఎల్ఏగాను మంత్రిగాను కొనసాగుతానని ఆయన ధీమావ్యక్తం చేశావారు. రాష్ట్ర అధినాయకత్వం అవినాష్ రెడ్డి తో పాటు తనకు మాటిచ్చారని 15 ఏళ్లపాటు తాను ఎంఎల్ఏగాను మంత్రిగాని కొనసాగుతానని బహిరంగ సభలో ప్రకటించటం నియోజకవర్గం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. అదేవిధంగా పలు వాగ్దానాలను మంత్రి నిలుపుకోలేక పోయారు. రామచంద్రపురం, ద్రాక్షారామాల్లో రైతుబజార్‌లు ఏర్పాటు చేస్తాననడం, కోటిపల్లి నర్సాపూర్ వంతెన నిర్మిస్తాననడం, నియోజకవర్గ రోడ్లన్నీ అభివద్ధి పరుస్తామన్నారు. కె.గంగవరం మండలంలో మంచినీటి సమస్య పరిష్కారం. అక్రమ ఇసుక రవాణా రామచంద్రపురంలోని కబేలా సమస్య పరిష్కారం వంటి ప్రధాన సమస్యలను ఆయన పరిష్కరించడంలో విఫలమయ్యారు.దీంతోపాటుగా రెండవ శ్రేణి నాయకులను ఆయన అంతగా పట్టించుకోకపోవడంతో సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకంగా వచ్చాయి. దీంతో ఆయనను పార్టీ అధిష్టానం ఇక్కడ నుంచి రాజమహేంద్రవరం రూరల్‌కి పంపుతున్నట్లు మంత్రి అభిమానులు కార్యకర్తలు తెలియజేశారు. నియోజకవర్గం అంతా ఈ విషయం హార్ట్ టాపిక్ గా మరి కార్యకర్తలు అభిమానులు చర్చించుకుంటున్నారు వచ్చే ఎన్నికల్లో పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్య ప్రకాష్‌ను కాదని బోసుకే సీటును కేటాయించినట్లు చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికలు మరింత రసవత్రం రంగా కొనసాగుతాయని అన్ని పార్టీల నాయకులు అంచనా వేస్తున్నారు.

పట్టు నిలుపుకున్న బోస్

గత ఏడాదిగా మంత్రి వేణు పై ఒకే పార్టీలో ఉన్న తీవ్ర విమర్శలు చేస్తూ పార్టీలో అలజడి సష్టించిన బోసు ఎట్టకేలకు నియోజకవర్గంపై పట్టు సాధించినట్లు అవగతమవుతోంది. రెండు జిల్లాల పార్టీల ఎంఎల్ఎల సమావేశంలో మాజీ మంత్రి ప్రస్తుత ఎంపీ బోస్‌కు తిరిగి రామచంద్రపురం నియోజకవర్గ టికెట్ కేటాయించినట్లు తెలిసింది . దీంతో ఆయన టిక్కెట్ లేకపోతే పార్టీని వెళతానంటూ కొండ బద్దలు కొట్టినట్లు పలు సందర్భాల్లో వ్యాఖ్యానించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో తిరిగి రామచంద్రాపురం నియోజకవర్గ టిక్కెట్ తానే సంపాదించడంలో ఆయన సఫలీకతులయ్యారు. బోస్ కు తిరిగి రామచంద్రపురం టిక్కెట్ సాధించారని తెలుసుకున్న అభిమానులు ఆయన ఇంటికి చేరుకుంటున్నారు. నిజాయితీపరుడుగా పేరుగాంచిన బోసు నియోజకవర్గంలో తిరిగి టిక్కెట్ సాధించడంతో ఆయన అభిమానులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

కుష్టు నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి వ్యాధి నివారణ నియంత్రణ నివారణ చర్యల తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ వైద్యాధికా రులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా ఈనెల 27వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 12వ తేదీ వరకు 15 రోజులపాటు నిర్వహించనున్న కుష్టు వ్యాధి నియంత్రణ కాంపెయిన్ కార్యక్రమాలపై వైద్య సిబ్బందికి జిల్లా సంయుక్త కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జెసి మాట్లాడుతూ సమర్థవంతంగా ఆశాలు, గ్రామ వాలంటీర్ల సమన్వయంతో ఈ 15 రోజులు పాటు చేపట్టి కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలిం చాలన్నారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయగల వ్యాధని ఈ వ్యాధి నివారణ చర్యలు బలోపేతం చేయాలని సిబ్బందిని ఆదేశించా రు.జిల్లా వ్యాప్తంగా 72 కేసులు నమోదు అయ్యాయన్నారు. వీరందరికీ మల్టీ డ్రగ్ థెరపి ద్వారా వ్యాధి నియంత్రణ చర్యలు కొనసాగుతు న్నాయన్నా రు. ప్రారంభ రోగ నిర్ధారణపరీక్షలు సత్వర చికిత్స, వైకల్యాలను నివారించ డానికి మల్టీ డ్రగ్ థెరపి సహాయప డుతుందని ఈ ఔషధాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉచితంగా అందిస్తోం దన్నారు. కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి అదనపు జిల్లా వైద్యశాఖ అధికారిని సిహెచ్‌వి.భరతలక్ష్మి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నియంత్రణ చర్యలు జిల్లా వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతోందన్నారు.. ఈ 15 రోజులు క్యాంపైన్లో ఆశాలు గ్రామ వాలంటీర్ల సమన్వయంతో ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానాస్పద కేసుల వివరాలను ఎఎన్‌ఎం యాప్‌లో డేటా ఎంట్రీ చేస్తారన్నారు. వివరాలు సంబంధిత వైద్యాధికారి చేరవేసి వ్యాధి నిర్ధా రణ పరీక్షలు నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్నవారికి మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా మందులు ఉచితంగా సరఫరా చేసి పూర్తిగా కుష్టువ్యాధి నిర్మూలనాచర్యలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ఒ ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, డిపిఎమ్ఒలు వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-అమలాపురం

జనవిజ్ఞాన వేదిక(జెవివి) రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు స్థాయిల్లో చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తోంది. ఈ సైన్స్ సంబరాల్లోపాఠశాల స్థాయి సంబరాలు గత నెలలో నిర్వహించారు. మండల స్థాయిలో సైన్స్ సంబరాలను ఈ నెల 21 గురువారం నాడు నిర్వహిస్తున్నట్లు జిల్లా కమిటీ తెలియజేసింది. మండల స్థాయి సంబరాలలో భాగంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ఈ నెల 21 న మధ్యాహ్నం 1 గంట నుంచి 2గంటట వరకు నిర్వహించబడుతుంది. కోనసీమ, యానాంల్లోని 26 యూనిట్లకు చెందిన 326 టీమ్‌ల విద్యార్థులు ఈ మండల స్థాయి సంబరాలలో పాల్గొంటున్నారు. అన్ని స్థాయిల్లో విజేతలకు సర్టిఫికెట్స్, బహుమతులు అందజేస్తామని సుబ్రహ్మణ్యం చెప్పారు. మంగళవారం స్థానిక జెవివి కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి.సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు జణపల్లి సత్యనారాయణ, చెకుముకి కన్వీనర్ ఎన్.అబ్బులు, జివి.కష్ణారావు,, వక్కలంక శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి ఖాజా మొహిదీన్, బిఎన్.వెంకటేశ్వర రావు, సైన్స్ కన్వీనర్ ఎ. రామకష్ణ తదితరులు సైన్స్ సంబరాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న రమణారావు

'గుడ్‌సీడ్' ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమలాపురం


అమలాపురంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అల్లవరం మండలం మొగళ్లమూరు పంచాయతీ సిరిగట్లపల్లికి చెందిన రొక్కాల సురేష్‌కు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించింది. అమలాపురంలోని గుడ్‌సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో బాధితుడు సురేష్ భార్య గౌతమికి మంగళవారం అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు రూ.10వేల చెక్కును అంద జేశారు. కార్యక్రమంలో గంటా లక్ష్మీప్రసాద్, మనోజ్ కొంకి,కుంచే అర్జున్,నాగబత్తుల రాజ్ కుమార్, పోలినాటి భీమేష్, పరమట రాజేష్, నేరేడుమిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గణితం క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అండ్ కామర్స్ సంయుక్త ఆధ్వర్యంలో గణితం క్విజ్ పోటీలు నిర్వహించారు. అల్ఫా, బీటా, గామా, తీటాగా విద్యార్థులను గ్రూపులుగా విభజించి గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలను వేశారు. విజేతలకు ఈనెల 22న గణిత దినోత్సవ బహుమతలను అందజేస్తామని హెడ్ ఆఫ్ ది మేథ్స్ డిపార్ట్మెంట్ ఎన్ కిరణ్ కుమార్ తెలి పారు. అధ్యాపక బందం పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సారు ఎన్ని అప్పులు చేసినా
చీమకుట్టినట్టయినా వుండదేం..!!!

వంటావార్పుతో అంగన్‌వాడీల నిరసన



మండపేటలో అంగన్‌వాడీల వంటావార్పు

ప్రజాశక్తి-మామిడికుదురు

డిమాండ్ల సాధనకు కోసం చేస్తున్న అంగన్‌వాడీల సమ్మె మంగళారం ఎనిమిదో రోజుకు చేరింది. అంగన్‌వాడీలు వంటావార్పుచేసి నిరసన తెలిపారు ప్రజాసంఘాల నాయకులు తదితరులు అంగన్‌వాడీల నిరసన కార్యక్రమాల్లో పాల్గొని మద్దతు తెలిపారు.

మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలు వంట వార్పు చేస్తూ తమ నిరసన తెలిపారు. అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీ రాణి మాట్లాడుతూ అంగన్‌వాడీల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్‌వాడీల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. వరలక్ష్మీ, యు. టీ.ఎఫ్ నాయకులు కుడిపూడి సత్యనారాయణ తదితరులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. **రాజోలు** అంగన్‌వాడీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న నిరవధిక సమ్మెను ప్రభుత్వం అణచివేయాలన్న ధోరణి సరైంది కాదని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గోసంగి బేబిరాణి వ్యాఖ్యానించారు. రాజోలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న అంగన్‌వాడీ వర్కర్ల నిరవధిక సమ్మెలో మంగళవారం ఆమె పాల్గొని మద్దతు తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా సిఎం జగన్ తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఐదేళ్లు కావస్తున్న హామీ అమలు కాలేదని దీనితో అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెకు దిగారని ఆమె వివరించారు. సమ్మెను అణచివేయాలని, అంగన్‌వాడీ సెంటర్ లో తాళాలు పగలగొట్టించడం వంటి చర్యలకు పూనుకోవడం సరైనది కాదని బేబిరాణి విమర్శించారు.కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి,యాలంగి రమేష్ పలు ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. **మండపేట** తమ డిమాండ్ల సాధనే లక్ష్యంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా రామచంద్రపురం మెయిన్ రోడ్డు పై వంట వార్పు కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థి యర్రంశెట్టి రామరాజు, సిపిఐ నాయకులు, రాము, తదితరులు సమ్మెకు మద్దతు పలికారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎం.దుర్గ తదితరులు సమ్మె కొనసాగింపు పై ప్రసంగించారు. రామచంద్రపురం పట్టణం, కె.గంగవరం మండలం, రామచంద్రపురం రూరల్ మండలం నుంచి సుమారు 400 మంది అంగన్‌వాడీ వర్కర్లు ఆయాలు పాల్గొన్నారు. **అమలాపురం** అంగన్‌వాడీల సమ్మెకు అమలాపురం న్యాయవాదులు మద్దతు తెలిపారు. స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో జనసేనపార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు పాల్గొని అంగన్‌వాడీలకు భోజన వసతి సమకూర్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ పి.అమూల్య, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.విజయ, కె.బేబీ గంగారత్నం, ప్రాజెక్ట్ నాయకులు రత్నకుమారి, పార్వతి, దైవకప, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** అంగన్ వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడం దుర్మార్గపు చర్య అని అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీ రాణి మండి పడ్డారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం అవరణ లో జరుగుచున్న నిరసనదీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలను ఉద్దేశించి బేబిరాణి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు మరియు యుటిఎఫ్‌ల ఆధ్వర్యంలో దీక్షాశిబిరం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా నాయకులు టి.దుర్గాప్రసాద్, ఆర్‌బివి.రమణ లతోపాటు సిఐటియు నాయకులడు జి. దుర్గాప్రసాద్, నిమ్మకాయల వెంకటేష్, పాము బాలయ్య మరియు అంగన్ వాడీ వర్కర్లు ఎం. విజయలక్ష్మి, ఎస్.దుర్గ మహేశ్వరి, జి.మంగాయమ్మ, జి.అనంతలక్ష్మి, ఆర్.అనంతలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



రాజోల్లో అంగన్‌వాడీ సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న జి.బేబిరాణి



మామిడికుదురులో అంగన్‌వాడీ సమ్మెలో పాల్గొన్న జి.బేబిరాణి, కె.కృష్ణవేణి



అమలాపురంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న న్యాయవాదులు



ముమ్మిడివరంలో అంగన్‌వాడీల సమ్మెలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

యువగళం ముగింపు సభ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-అంబాజీపేట



పి. శ్రీనివాసరావు

యువగళం, నవశకం పాదయాత్ర ఈనెల 20న విజయనగరం జిల్లా తగరవలస పోలిపల్లిలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా ఎపి టిడిపి మాజీ ఎస్‌సి సెల్ సభ్యులు పెదపూడి శ్రీనివాసరావు మంగళవారం పిలుపిచ్చారు. అంబాజీపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా 3132 కిలో మీటర్లు 226 రోజులు 97 నియోజ కవర్గాల్లో 2100 గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. పాదయాత్ర ముగింపు సభ విజయవంతం చేయాలన్నారు.

పివి.రావు ఆశయాల అనుగుణంగా పోరాటం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మాల మహానాడు స్థాపించిన దివంగత పివి.రావు ఆశయాలకు అనుగుణంగా పోరాటం చేస్తున్నానని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ అన్నారు.ఆయన పిలుపు మేరకు న్యూ ఢిల్లీ-జంతర్ -మంతర్ వద్ద మంగళవారం ఎస్‌సి.వర్గీకరణ ప్రయత్నాలకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఐ.పోలవరం ఎస్‌సి నాయకులు మట్టా గగన వీరుడు, యలమంచిలి వాసు, సురేష్ కాశి శ్రీనివాసు, కుంచే చినబాబు, ఉండ్రు గంగాధర్, రేవు సురేష్ పాల్గొన్నారు.అశోక్ కుమార్ మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని బిజెపి.ప్రభుత్వం గ్రహించాలని, ఇటు వంటి ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు.

ఉపాధి పనుల తనిఖీపై గ్రామ సభలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని వెదురుమూడి, కోరుమిల్లి, గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. ఎస్ఆర్‌పి సిహెచ్.నాగ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులు చోడే రామ తులసి, ఆచంట సత్యనారాయణ, అధ్యక్షతన జరిగిన ఉపాధిహామీ తనిఖీ గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చి డిఆర్‌పిలు గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ లో సేకరించిన వివరాల పనులను డిఆర్‌పిలు సభలో చదివి వినిపించారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు దారులు ప్రభుత్వం నిబంధనల ప్రకారం రెండు పూటల పని చేయాలని ఎపిఒ వెంక టలక్ష్మి ఉపాధికూలీలకు సూచించారు. కార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.

భూహక్కు చట్టం రద్దుకోసం న్యాయవాదుల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోనికి తీసుకువచ్చిన ప్రజా వ్యతిరేకమైన ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టాన్ని తక్షణం రద్దు చేయాలని కోరుతూ అమలాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం పలు రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక బార్ అసోసియేషన్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అనంతరం పట్టణమంతా మోటార్ సైకిల్ ర్యాలీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ చట్టం ప్రజలకు ఆస్థి సంబంధిత తగాదాలను పెంచుతుందని అన్నారు. రాజకీయ బలమున్న వారు ప్రజల ఆస్తులను లీగల్ గా కైంకర్యం చేసే ప్రమాదముందని వివరించారు. చట్ట సభల్లో చర్చలేకుండా విపక్షాలు అభిప్రాయాలు స్వీకరించకుండా అమలులోకి తీసుకువచ్చారని విమర్శించారు. సిపిసి అవశరం లేకుండా అధికారి విచక్షణాధికారం మేరకు తీర్పులు వెలువడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. డిఆర్‌ఒకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ది బార్ అసోసియేషన్ ఆఫ్ అమలాపురం అధ్యక్షుడు యుపి.లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి బాబి, కార్యదర్శి బి. భాస్కర్ జోగేష్, జి.రవితేజ, ఎన్ .చిన్నబ్బాయ్, ఎన్.కష్ణమూర్తి, పి.రాధాకష్ణ, సీనియర్ న్యాయవాదులు ఎండి.అజామ్, ఎ.ఆదినారాయణ, ఎన్.చినవెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

సిఎం జగన్ పాలనలో అర్హులదరికీ సంక్షేమ పథకాలు అందాయని ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామంలో ఎంపిటిసి పులుసుగంటి రాజేశ్వరి అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరలా ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే" అనే కార్యక్రమంలో బొమ్మి ఇజ్రాయిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు.తుమ్మలపల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా గ్రామ అభివద్ధి, సంక్షేమానికి సుమారు 11 కోట్ల 20 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని దానికి సంబంధించిన ఫ్లెక్సీని సచివాలయం వద్ద ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు కొనుకు బాపూజీ, జెడ్‌పిటిసి సభ్యులు కొనుకు గౌతమి, వైస్ ఎంపిపి వడ్డీ గంగ, బర్రె సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం నందు పేకాట నిర్వహిస్తున్న శిబిరంపై పోలీసులు మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో వారి వద్ద నుంచి రూ.2700 రూ.నగదు తోపాటు ఐదు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పల్లిపాలెం లో పేకాట నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రైనీ డిఎస్ఇ విష్ణు స్వరూప్ స్థానిక ఎస్ఐ ఎస్ శివప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7 వ్యక్తులు పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచినట్లు ట్రైనీ డిఎస్పి తెలిపారు.

వ్యాన్‌లో షార్ట్ సర్క్యూట్ డ్రైవర్ సజీవదహనం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మినీ వ్యాన్‌లో షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో ఒక వ్యక్తి సజీవదహనం అయ్యాడు. ఈ సంఘటన కాకినాడ రూరల్ మండలం వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన బాలరాజు (70) వ్యాన్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈనేపథ్యంలో వాకలపూడి గ్రామం ఇండస్ట్రీయల్ ఏరియాలో ఉన్న సంతోషి మాత ఆయిల్ కంపెనీకి లోడు నిమిత్తం మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ నేపథ్యంలోనే మినీ వ్యాన్‌లో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగాయి. డోర్ తెరుచుకోకపోవడంతో వ్యాన్ డ్రైవర్ బాలరాజు సజీవదహనం అయ్యాడు. సంఘటనా స్థలాన్ని డిఎస్పి మురళీకృష్ణా రెడ్డి, తహశీల్దార్, సర్పవరం సిఐ ఆకుల మురళీ కృష్ణ పరిశీలించారు.

బెల్ట్ షాపుపై పోలీసుల దాడి 60 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెంలోని జొన్నలదొడ్డి ప్రాంతంలో మద్యం బెల్ట్ షాపుపై పోలీసులు దాడి చేశారు. పోలీసులకు అందిన ముందస్తు సమాచారంతో భక్తుల సత్యనారాయణకు చెందిన మద్యం బెల్ట్ షాపులో విక్రయించేందుకు సిద్ధం చేసిన 60 మద్యం బాటిల్ను స్వాధీనం చేస్తున్నట్లు సామర్లకోట సిఐ సురేష్ మంగళవారం తెలిపారు. మద్యం బాటిల్‌ను ఉంచిన షాపు యజమానిని అరెస్టు చేసి కాకినాడ కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు.

నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

జిల్లా అమలాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ మరియు జిల్లా అధ్యక్షులుకామన ప్రభాకర రావు, పి.గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ వంటెద్దు బాబి చేతుల మీదుగా అప్పన శ్రీరామకష్ణకు మామిడి కుదురు మండల అధ్యక్షుని గా నియామక పత్రం మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మ తదితరులకు శ్రీరామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇవిఎంలపై రాజకీయ పార్టీలకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆర్‌డిఒ సుధాసాగర్ అధ్యక్షతన 42-రామచంద్రపురం నియోజవర్గ పరిధిలోని గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు.. సమావేశం లో స్పెషల్ సమరీ రివిజన్ 2024 లో వచ్చిన చేర్పులు, సవరణలు,తొలగింపు ధరఖాస్తులవిషయమై నమోదయిన రిపోర్ట్స్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి ముఖ్యమైన అంశాలపై సమావేశంలో చర్చించారు. రామచంద్రపురం తహశీల్దారు ఎం.వెంకటేశ్వరరావు, కె.గంగవరం, తహశ్శల్దారు వైద్యనాథ్ శర్మ, మున్సిపల్ కమిషనర్, శ్రీకాంత్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది హాజరయ్యారు. ఆర్‌డి కార్యాలయం అన్ని మండల కార్యాలయాల వద్ద పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రదేశాల్లో ఇవిఎంల మాక్ పోలింగ్ నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని నియోజవర్గ పరిధిలో ఉన్న అందరు ఓటర్లు ఉపయోగించుకోవాలని ఆర్డీవో తెలియ చేశారు.

నేడు నగరంలో ఓటుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కాకినాడ

ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బుధవారం ఉదయం 9 గంటలకు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహి స్తున్నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ ఇఆర్ఒ, కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహా రావు తెలిపారు. స్థానిక రాజా ట్యాంక్ పార్క్ ఆవరణలోని కళాక్షేత్రం నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ప్రారంభిస్తారన్నారు. ర్యాలీ నిర్వహణపై మంగళ వారం తన ఛాంబర్ లో కార్పొరేషన్ అధికారులు, ఎఇఆర్ఒలతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజా ట్యాంక్ నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్, టౌన్ హాల్, మసీద్ సెంటర్, గోల్డ్ మార్కెట్ సెంటర్ జగన్నాథపురం వంతెన, ఎన్‌టిఆర్ వారధి, దేవాలయం వీధి, త్రిపుర సుందరి ఆలయం, టూ టౌన్ ఓవర్ బ్రిడ్జ్ మీదుగా భానుగుడి జంక్షన్ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఓటు ప్రతి ఒక్క పౌరుని హక్కు- బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 21వ తేదీ మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్‌లో రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని కూడా ఓటర్లలో చైతన్యం కల్పించేందుకేనని స్పష్టం చేశారు. రంగవల్లుల పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన మహిళలు కార్పొరేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 నెంబర్ ను సంప్రదించి బుధవారం సాయంత్రం లోపుగా పేర్లు నమోదు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమి షనర్ కోన శ్రీనివాస్, నగరపాలక సంస్థ మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఒ మానే కృష్ణ మోహన్, ఎఇఆర్ఒ మురళీకృష్ణ, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

పలు చోట్ల వైజ్ఞానిక సదస్సులు



అంబాజీపేట హైస్కూల్లోజరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్నజెడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి

ప్రజాశక్తి-యంత్రాంగం

మండల స్థాయి విద్య, వైజ్ఞానిక సదస్సులు మంగళవారం పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రాజెక్టుల అందరిన్నీ ఆకట్టుకున్నాయి.

అంబాజీపేట విద్య, వైజ్ఞాని సదస్సుతో విద్యార్థులలో దాగివున్న ప్రతిభా పాటలను వెలికి తీసి మేదస్సు పెంచుకోవడానికి దోహదపడుతుందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి అన్నారు. అంబాజీపేట హైస్కూల్ నందు మంగళవారం ఎంఇఓ-1 కాండ్రేగుల వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక సదస్సులు జరిగాయి. 9 ప్రభుత్వ పాఠశాలలు నుంచి నాలుగు విభాగాలలో 31 ప్రాజెక్టులు, ప్రైవేటు పాఠశాలల నుంచి మూడు విభాగాలలో ఎనిమిది ప్రాజెక్టులు ప్రదర్శించారని ఎంఈఓ 2 మోకా ప్రకాష్ తెలిపారు. పలువురు విజేతలుగా నిలిచి జిల్లాస్థాయి పోటీలుకు ఎంపికయ్యారు. అలాగే ప్రైవేట్ స్కూల్స్ నుంచి మూడు విభాగాలలో విజేతలుగా నిలిచిన వారికి మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతా కుమారి, ఎంపీటీ సమాచార అధ్యక్షులు ఎం.ప్రశాంత్, పిఎసిఎస్ సైడ్ పర్సన్ దొమ్మేటి సత్యమోహన్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.సాయిరాం, పి.వి.కె.ఆచార్యులు, ఖండవెల్లి శ్రీనివాస్,కె.కనకదుర్గ, ఎ.ఎస్.ఆర్.మూర్తి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు** గోకవరపు గణాధిపతి హై స్కూల్లో మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఎంఇఒ ఎస్‌విఎస్.లక్ష్మీ నారాయణ ప్రారంబింసారు. హెచ్. ఎం. చిట్టినీ డి నిరంజని అధ్యక్షతనకార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పా ఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** కేశనకుర్రు గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న కేశనకుర్రుపాలెం జెడ్.పి.హైస్కూల్ లో మండల స్థాయి విద్యా,వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఎంపిడిఒ టి.చైతన్య కళ్యాణ్ జై భారత్ రాజ్ పర్యవేక్షణలో స్థానిక సర్పంచ్ బీర సత్య కుమారి సమక్షంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పిన్నమరాజు వెంకట పతి రాజు, ఎంపిపి.మోర్త రాణి మిరియం జ్యోతి ఆధ్వర్యంలో జెడ్.పి.సి.సభ్యులు ముదునూరి సతీష్ రాజు ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారి కొండా రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు పలువురిని ఆలోచింపజేశాయి. **ఆలమూరు** మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు మండల విద్యాశాఖ అధికారులు పి.షాలెం రాజు, పి.సుబ్బరాజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్పిటిసి సభ్యులు తోరాటి సీతామహాలక్ష్మి, ఎఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా ఇస్రో మాజీ శాస్త్రవేత్త యాళ్ల శివప్రసాద్ తదితరులు విచ్చేశారు. విజేతలను అభినందించారు. **ఆత్రేయపురం** విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎంపీపీ కుండా అన్నపూర్ణ జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబా అన్నారు మంగళవారం ఆత్రేయపురం మహాత్మా గాంధీ ఎయిడెడ్ పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ, జెడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** విద్యార్థులలో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయని మండల విద్యాశాఖాధికారి బి రమణ శ్రీ అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాటశాల లో డిసిఈబి సెక్రెటరీ మరియు ప్రధానోపాధ్యాయుడు బిర హనుమంత రావు అద్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను రమణ శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ర్యక్రమంలో అయినా పురం జెడ్‌పి పాఠశాల హెచ్ఎం తాడి కష్ణారావు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** కె.గంగవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో 4 ప్రాజెక్టులు ఎంపిక అయ్యాయని హెచ్ఎం వసంత కుమార్ తెలిపారు. పది హైస్కూల్స్ నుండి 34 ప్రాజెక్టులతో విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పంపన నాగమణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** భీమనపల్లి శిరంగు రంగనాయకమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన మండల స్థాయి విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను పాఠశాల వ్యవస్థాపకులు,సొసైటీ చైర్మన్ శిరంగు సత్తిరాజు ప్రారంభించారు. మండలంలోని 8 జెడ్పి ఉన్నత పాఠశాలల విద్యార్థులు పలు అంశాలపై సాంకేతపరంగా తయారుచేసిన నమూనాలను ప్రదర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనను సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్,పి ఎంఎంసి చైర్మన్ సబ్బతి జ్యోతి తదితరులు తిలకించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్తి సత్య కష్ణ, పీడీలు కామన మధుసూదనరావు, గొలకోటి ఫణీంద్ర కుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆలమూరు మండలం చెముడులంకలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రముఖులు



రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు



భీమనపల్లి జెడ్‌పి పాఠశాల్లో వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న నాయకులు



చెముడులంక జెడ్‌పి హైస్కూల్లో ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖులు

సెలవుల పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆలమూరు

యుటిఎఫ్ సెలవుల పుస్తకం ఆవిష్కరణ మంగళవారం మండలంలోని చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం జెడ్‌పి హైస్కూల్లో ఆవిష్కరించారు. మండల ఉపాధ్యాయులందరికీ ఉపయోగకరంగా ఉండేటందుకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయులు నామాల వెంకట కష్ణ మోహన్ ఆర్థిక సౌజన్యంతో ఆయన తల్లిదండ్రులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నామాల దయాల్, లక్ష్మీకాంతం జ్ఞాపకార్థం ప్రచురించబడిన యుటిఎఫ్ సెలవు పుస్తకాల ఆవిష్కరణను ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎఎంసి ఛైర్మన్ నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్‌ల చేతుల మీదుగా తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, మండల విద్యాశాఖ అధికారులు పి.షాలెం రాజు, సుబ్బరాజుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం యుటిఎఫ్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొండపాటి చంటి, వైసిపి నేత మోటూరి సురేష్, యూటీఎఫ్ నేతలు అద్దరి శ్రీనివాసరావు, వై.వి.వి.రమణ, మూర్తి, గోవిందరాజు, మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన రైతు బజార్

ప్రజాశక్తి-మండపేట



కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న రైతు బజార్

స్థానిక రైతు బజార్ కొనుగోలుదారులతో మంగళవారం కిటకిటలాడింది. సోమవారం రైతు బజార్ కు సెలవు కావడం, స్థానిక పెద్ద మార్కెట్లో కాయకూరల ధరలు రైతు బజార్ రేట్ల కంటే అధిక రేట్ల ఉన్న నేపథ్యంలో వాటిని కొనేందుకు ప్రజలు ఎక్కువగా ప్రజలు ఈ రైతు బజార్‌కు వస్తుంటారు. అయితే ఈ బజార్లో కొన్ని దుకాణాలు మాత్రమే తెరిచి ఉన్నాయి. దీంతో మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాలైన ఏడిద, సీతానగరం ,సావరం మారేడుబాక, తాపేశ్వరం తదితర గ్రామాల నుంచి కాయకూరలు కొనేందుకు వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

ఆకాశన్నంటుతున్న కూరగాయల ధరలు

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతు బజార్లో చిక్కుడుకాయలు రూ.90 నుంచి రూ.110, వంకాయలు రూ.50 నుంచి రూ.70, బెండకాయలు రూ.65, బీరకాయలు రూ.66, అల్లం రూ.120, దొండకాయలు రూ.56 తదితర రేట్లు పలుకుతుండగా స్థానిక పెద్ద మార్కెట్లో దీనికి మరింత భిన్నంగా ఉంది. దీంతో ఏం తినాలో తెలియట్లేదు అని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ధరలను అదుపు చేయాలని అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



ముమ్మిడివరంలో డిఇఒ కమల కుమారికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

నేటి నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జిల్లాలోని సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు బుధవారం నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయం నందు తమ హక్కుల సాధనకై సమ్మె నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.కమల కుమారి కి మంగళవారం ముమ్మిడివరం డిఇఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సిఆర్‌పి జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనుబాబు మాట్లాడుతూ మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాలు ఎస్‌టి,యుటిఎఫ్ నేడు నిర్వహించబోయే సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని అన్నారు. యు టి ఎఫ్ మండల అధ్యక్షులు పి.చంద్రరావు, కె. పరమేశ్వర రావు,ఎస్ టి యు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎస్.గోపిరాజు, ఎస్ పల్లవ రాజులు సమగ్ర శిక్ష ఉద్యోగులు మాట్లాడుతూ వారి న్యాయమైన కోరికలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. యుటిఎఫ్ నాయకులు కెవిఎన్‌వి.గౌడ, జివిఎన్‌బిఎస్.గుప్తా, భద్రి శ్రీనివాసరావు, ముత్యాలరావు కుమాం తదితరులు సమగ్ర శిక్ష ఉద్యోగులకు తమ మద్దతును ప్రకటించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ వెంకట్, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస రావు, ఐఇఆర్టి ల జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై సర్పంచ్ నిర్లక్ష్య వైఖరికి నిరసన

ప్రజాశక్తి-అమలాపురం



తాగునీటి కోసం ధర్నా నిర్వహిస్తున్న గున్నేపల్లి అగ్రహారం గ్రామస్తులు

అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారం సిద్ధార్థ నగర్ దళిత కాలనీకి చెందిన 50 కుటుంబాలకు మంచినీరు అందించడంలో సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిద్ధార్థ నగర్ వాసులు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. గతంలో నూతనంగా నిర్మించిన అంబాజీపేట నుంచి బోడసకుర్రు రహదారి నిర్మాణ పనులలో గ్రామానికి సంబంధించిన మంచినీటి పైపు లైన్ పూర్తిగా దెబ్బతిన్నదని ఒఎన్‌జిసి నిధులతో పైప్ లైన్ వేయిస్తానని మాట ఇచ్చిన సర్పంచ్ రాము ఇప్పటి వరకు ఆ పనులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తుల ఆరోపించారు. గ్రామంలో వైసిపి నాయకుల సహకారంతో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు పైప్ లైన్ కోసం గున్నేపల్లి అగ్రహారం గ్రామానికి కేటాయించారని నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి గ్రామపంచాయతీ తీర్మానం అవసరమన్నారు. అందుకు రాము పంచాయతీ తీర్మానం జర్గుపకుండా పంచాయతీ సాధారణ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎదుటే తీర్మానం చేయకుండా అడ్డుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. సర్పంచ్ గ్రామంలోని దళితుల పట్ల తీవ్ర వ్యతిరేకత చూపిస్తున్నారని, గ్రామంలో సంవత్సరం కాలం నుండి తాగునీటికి కష్టాలు పడవలసి వస్తుందని వారు అన్నారు. గతంలో గ్రామపంచాయతీకి రూ.20 లక్షలు మంజూరయ్యాయని ఆ నిధులను కూడా తన ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేసుకునేలాగా నిధులు దారి మళ్లించారని వారు వాపోయారు. సర్పంచ్ రాము, అతనికి సహకరించిన పంచాయతీ కార్యదర్శి వి.రమా శైలజల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిఆర్ఒ సత్తిబాబు కు వినతి పత్రం అందజేసి కలెక్టరేట్ ఎదుర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోసంగి గోపాలకష్ణ, నాగాబత్తుల రాము, నాగాబత్తుల దుర్గారావు, ముత్తాబత్తుల సంపతరావు, గోసంగి బుల్లి పండు, ముమ్మిడివరపు అచ్చిబాబు, నాగాబత్తుల వెంకటేశ్వర రావు, విప్పర్తి దుర్గారావు, నాగాబత్తులబేబీ కుమారి,ముత్తాబత్తుల సత్యవతి గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయడంతోపాటుగా డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి లింగ నిర్ధారణ చేసే అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ కమిటీ సభ్యులను ఆదేశించారు. మంగ ళవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి జిల్లా స్థాయి గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం1994 చట్టం అమలు అంశాల పై కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ నిషేధత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయో గించుకోవడం చట్ట రీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. కమిటీ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా ఆసుపత్రి వైద్య సేవల సమన్వయ అధికారి పద్మశ్రీ రాణి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్‌వి.భరత లక్ష్మి, డిఐఒ సత్యనారాయణ రెడ్ క్రాస్ కార్యదర్శి పిఎస్.శర్మ, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

విద్యుత్ వినియోగం పొదుపు అనే అంశాలపై విద్యుత్ శాఖ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపయోగాలు విద్యుత్ ఏ విధంగా పొదుపు చేయాలి అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు ఈనెల 20న బహుమతి ప్రదానం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని పలు షాపుల వద్ద విద్యుత్తు పొదుపుపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. 52 మంది విద్యార్థులు హాజరయ్యారు.

బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

ప్రజాశక్తి- ముమ్మిడివరం



హైజనిక్ కిట్లు, వంటసామగ్రి కిట్లు అందజేస్తున్న సభ్యులు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ అన్ని విధాల అండగా ఉంటుంద జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో మంద బయలులో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం మోర్త ఆదిలక్ష్మి కుటుంబానికి మంగళవారం నగర పంచాయతీ చైర్మన్ కమిడీ ప్రవీణ్ కుమార్ మరియు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ చేతులు మీదుగా హైజనిక్‌కిట్స్, వంట సామగ్రి, టార్పాలిన్స్, దుప్పట్లు, బియ్యం, కూరగాయలు మరియు కిరాణా సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఢిల్లీ నారాయణ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల ఆదేశాలతో బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పెయ్యిల చిట్టి బాబు కన్నిడి వెంకటేశ్వరరావు, ఎం.శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.